క్లుప్తంగా

నేడు దర్వేశిపురం ఆలయం మూసివేత

కనగల్: మండల పరిధిలోని దర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానాన్ని చంద్రగ్రహణం సందర్భంగా శనివారం ఉదయం 11గంటలకు అమ్మవారి ఆలయాన్ని మూసివేయనున్నట్లు ఈఓ జల్లేపల్లి జయరామయ్య, ఆలయ చైర్మన్ అల్లుబెల్లి నర్సింహారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి 29ఆదివారం ఆలయ సంప్రోక్షన అనంతరం ఉదయం 8గంటలకు భక్తులకు దర్శనానికి అనుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. కావున భక్తులు తమకు సహకరించాలన్నారు.

నేడు గడప, గడపకు బీజేపీ కార్యక్రమం

నల్లగొండ టూటౌన్: నల్లగొండ పట్టణంలోని పాతబస్తీలో శనివారం ఉదయం ఏడు గంటలకు సంతోషిమాత దేవాలయం నుంచి గడప, గడపకు బీజేపీ కార్యక్రమం చేపడుతున్నట్లు బీజేపీ పట్టణ అధ్యక్షుడు కంకణాల నాగిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవిరెడ్డి హాజరుకానుందని, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

నకిరేకల్ : నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తాటి లక్ష్మీనారాయణ పుట్టిన రోజు సందర్భంగా ఆయన సతీమణి సత్యవతి, కూమారుడు తుధర్ సహకారంతో తాటికల్‌లోని వృద్ధాశ్రమంలో శుక్రవారం వృద్ధులకు అన్నదానం చేశారు. స్వీట్లు, బియ్యం, చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆక్లబ్ అధ్యక్షుడుయ ఉప్పల వెంకటరమణ, జోన్ చైర్మన్ రావిరాల అశోక్, డిస్ట్రిక్ కమిటీ చైర్మన్ గుమ్ముల రాంమోహన్‌రావు, యానల రజనీకాంత్‌రెడ్డి, ప్రతినిధులు అండం వెంకటేశ్వర్లు, వరకాంతం నారయణరెడ్డి పాల్గొన్నారు.

ఒలింపియాడ్ ఫలితాల్లో ప్రతిభ



విజయకేతనం చూపుతున్న విద్యార్థులు

రామగిరి(నల్లగొండ): రామానుజన్ మ్యాథ్స్ ఒలింపియాడ్ 2023లో నల్లగొండ పట్టణానికి చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల డైరెక్టర్ మారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన 28మంది విద్యార్థులు ఫస్ట్ లెవెల్‌కు అర్హత సాధించినట్లు తెలిపారు. శుక్రవారం అర్హత సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బెటాలియన్‌లో 'ఓపెన్ హౌస్'



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నల్లగొండ క్రైం: పోలీస్ అమర వీరుల వారోత్సవాల సందర్భంగా శుక్రవారం అన్నెపర్తి 12 వ బెటాలియన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. బెటాలియన్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోలీస్‌లు సంఘ విద్రోహులను నిర్మూలించేందుకు ఉపయోగించే ఆయుధాలు, నేరాల అదుపునకు తీసుకునే చర్యలు, దొంగ నోట్ల గుర్తింపు, హత్యకేసులో సేకరించే వేలు ముద్రలు, బాంబుల గుర్తుంపు ,వెపన్ ఉపయోగించే విధానం పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కమాండెంట్ ఎన్‌వీ సత్యశ్రీనివాస్‌రావు, అసిస్టెంట్ కమాండెంట్లు చంద్రశేఖర్, తిరుపతి, వెంకన్న, సైదులు యుగేందర్ తదితరులు పాల్గన్నారు.

పాలకమండలి ఏర్పాటు చేయాలి

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ విశ్వబ్రాహ్మణ కో ఆపరేటివ్ కార్పొరేషన్‌కు పాలక మండలిని ఏర్పాటు చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గడగోజు చంద్రశేఖర్, రాష్ట్ర కార్యదర్శి చేర్యాల వెంకటాచారి, అన్నభిమోజు నాగార్జున చారి అన్నారు. శుక్రవారం పట్టణంలోని జేసీ భవన్‌లో ఆ సంఘం సన్నాహక సమావేశం నిర్వహించారు. ముందుగా నవంబరు 5న హైదరాబాద్‌లో నిర్వహించే విశ్వబ్రాహ్మణ సంఘం మహాగర్జన సభ కరపత్రాన్ని ఆవిష్కరించి వారు మాట్లాడారు. తెలంగాణలో రజకులు, నాయీ బ్రాహ్మణుల మాదిరిగానే విశ్వబ్రాహ్మణులకు సాంప్రదాయ కుటీర పరి శ్రమలు నిర్వహిస్తున్న చేతి వృత్తిదారులకు కూడా ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు మండలోజు సైదాచారి, యినుగుర్తి గోవర్ధనాచారి, కాంచనపల్లి సైదాచారి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఈశ్వరాచారి, తాడోజు శ్రీనివాసాచారి, శ్రీపాద లోకాచారి పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి

- తీరనున్న పదేళ్ల సమస్య
- రూ.2.50 కోట్లతో నిర్మించిన బ్రిడ్జి



ఈదులూరు గ్రామశివారులో నూతనంగా నిర్మించిన బ్రిడ్జి

కట్టంగూర్ : మండలంలోని ఈదులూరు గ్రామంలో పది సంవత్సరాలుగా రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారుల బాట సమస్య త్వరలో తీరనుంది. ముమ్మరంగా పనులు నడుస్తుండగా ఎలక్షన్ కోడ్ రావటంతో పనులు నిలిచిపోయాయి. మండలంలోని ఈదులూరు గ్రామశివారులో చెరువు వరద కాలువ పై నిర్మించిన కల్వర్టు 2013 సంవత్సరంలో కురిసిన భారీ వర్షాల కారణంగా వరద తాకిడికి కొట్టుకుపోయింది. దీంతో గత పది సంవత్సరాలుగా ఈ దారిగుండా ప్రయాణించే వాహనదారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ దారిగుండా శాలిగౌరారం, మోత్కూరు, అడ్డగూడూరు మండలాల్లోని పలు గ్రామాలకు నిత్యం ఇదే దారిగుండా వెళ్లేందుకు మండల ప్రజలు నానా అవస్థలు పడ్డారు. గ్రామ రైతులు వాగు దాటి వ్యవసాయ బావుల వద్దకు వెళ్లలేకపోయారు. దెబ్బతిన్న కల్వర్టు స్థానంలో బ్రిడ్జి నిర్మించాలని నాటి సమైక్య పాలకులకు అధికారులకు ప్రజలు మొరపెట్టుకున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. తెలంగాణ ప్రభుత్వ ఏర్పాటు అయ్యాక స్థానిక ఎమ్మెల్యే ప్రజాప్రతినిధుల కోరిక మేరకు ప్రభుత్వం రూ.2.50 కోట్ల నిధులను మంజూరు చేసింది. దీంతో బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతంగా జరగటంతో 90శాతం పనులు పూర్తి అయ్యాయి. వంతెన నిర్మాణం పూర్తయితే గ్రామాలకు ప్రయాణం సులభ తరం కానుండటంతో రైతుల, ప్రయాణికుల కష్టాలు తొలగిపోనున్నాయి.

పెండింగ్ పనులు త్వరగా పూర్తిచేయాలి



బ్రిడ్జికి ఇరువైపులా తెగిపోయిన రోడ్డుకు మరమ్మతు పనులు నేటికి పూర్తి కాలేదు. గ్రామ శివారు నుంచి చెరువు అలుగు వరకు గల బీటీ రోడ్డు గుంతలమయంగా ఏర్పడి ప్రమాదకరంగా ఉంది. బ్రిడ్జికి ఇరువైపులా బీటీ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేసి ప్రారంభించాలి.

– నారాయణ, సర్పంచ్, ఈదులూరు

కేసీఆర్‌ని గద్దె దింపితేనే పేదలకు మేలు

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి



ఇప్పర్తిలో మాట్లాడుతున్న కృష్ణారెడ్డి.

మునుగోడు: పూటకో ఓ అబద్ధం ఆడుతూ రాష్ట్ర సంపదని దోచుకుంటున్న సీఎం కేసీఆర్‌ని గద్దె దింపితేనే రాష్ట్రంలోని పేద ప్రజలకు మేలు కల్గుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చెలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. గడప గడపకూ కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని కిష్టాపురం, ఇప్పర్తి, కచలాపురం గ్రామాల్లో ఇంటి ఇంటికీ తిరిగి కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలని వివరించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ పథకం ప్రవేశపెట్టిన ఆ పథకాని గ్రామానికి ఒక్కరు, ఇద్దరికి అదికూడా అనర్హులకు ఇస్తుందన్నారు. అదే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏ పథకం అమలుచేసినా ప్రతి ఒక్కరికి అందించేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తమ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలని అమలుచేసి తీరుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పోలగోని సత్యం గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు సురిగి నర్సింహ్మ గౌడ్, నన్నూరి విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ బీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, నక్క వెంకన్న, కందుల సూర్యప్రకాష్ గౌడ్, అనిల్ గౌడ్ పాల్గొన్నారు.

పథకాలు నిలిపివేయాలని కాంగ్రెస్ కుట్ర

- ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్



మాట్లాడుతున్న బడుగుల లింగయ్యయాదవ్

నకిరేకల్ : తెలంగాణలో అమలు అవుతున్న సంక్షేమ ఫథకాలను నిలిపివేయాలని కాంగ్రెస్‌కుట్ర చేయాలని చూస్తోందని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్ విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాలు అందకుండా వారి నోట్లో మట్టికొట్టే విధంగా కాంగ్రెస్ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడాన్ని ఆయన ఖండించారు. గతంలోనే రైతులను అనేక ఇబ్బందులు పెట్టారు. మరో సారి రైతులకు అందించే రుణామాఫీ ,రైతు బంధును ఆపాలని చూస్తే రైతులు తమ పార్టీని బొంద పెడతారని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల,పట్టణ అధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు,యల్లపురెడ్డి సైదిరెడ్డి, నాయకులు మురారి శెట్టి కృష్ణమూర్తి, పెండెం సదానందం, సామ శ్రీనివాస్‌రెడ్డి ,చౌగోని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, ప్రజాసంక్షేమం సాధ్యం

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్



భైరవునిబండలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

శాలిగౌరారం: బీఆర్ఎస్‌పార్టీ అధికారంలో ఉంటేనే అభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శాసనసభ ఎన్నికల సందర్భంగా మండలంలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని భైరవునిబండ గ్రామానికి చేరుకున్న ఆయన మొదటగా గ్రామంలో గల ప్రసిద్ధ శ్రీగంగాభవాని సమేత ఉమామహేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భైరవునిబండ, తక్కెళ్లపహాడ్, ఎస్జీ కొత్తపల్లి, రామాంజాపురం, ఉప్పలంచ, మనిమద్దె, గురుజాల గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామాల్లో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన దశాబ్దకాలంలోనే సీఎం కేసీఆర్ దార్శనికత, ముందుచూపు, అభివృద్ధి ప్రజాసంక్షేమ పథకాల అమలుతో దేశానికే ఆదర్శ రాష్ట్రంగా మారిందన్నారు. తెలంగాణను సమగ్రంగా అభివృద్ధి చేసుకోవడం సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గంట లక్ష్మమ్మ, జడ్పీటీసీ ఎర్రరణీల, వైస్ఎంపీపీ కందుల అనితారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ తాళ్ళూరి మురళి, వైస్‌చైర్మన్ చామల మహేందర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ గుజిలాల్ శేఖర్‌బాబు, డైరెక్టర్ ఏమిరెడ్డి నర్సిరెడ్డి, బీఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, నాయకులు నూక కిరణ్‌యాదవ్, కట్ట వెంకట్‌రెడ్డి, గంట శంకర్, గన్నపురెడ్డి లక్ష్మారెడ్డి, గడ్డం వెంకట్‌రెడ్డి, వేల్పుల నరేందర్, మామిడి సర్వయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు స్వప్న, మల్లమ్మ, కళమ్మ, శంకర్, మల్లయ్య, శ్రీనువాసులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

భూపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి



కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి కంచర్ల రమాదేవి

నల్లగొండ టూటౌన్: సమగ్రాభివృద్దే ధ్యేయంగా పని చేసి అన్ని రంగాల్లో నల్లగొండను నంబర్‌వన్‌గా తీర్చిదిద్దిన ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిని రెండవ సారి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి కంచర్ల రమాదేవి కోరారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని రామగిరి ప్రాంతంలో అపార్ట్‌మెంట్‌లు, కాలనీలు సందర్శించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ. 1300 కోట్లతో నల్లగొండను నందనవనంగా తీర్చిదిద్దుతున్నాడని, అన్ని పనులు పూర్తి కావాలంటే మళ్లీ భూపాల్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాలె శరణ్యారెడ్డి, మందడి లిఖిత సైదిరెడ్డి, మామిడి పద్మ, యాట జయప్రదరెడ్డి, కవిత, కత్తుల సంధ్య, కంచర్ల విజయ, మల్లికాంబ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి

చిట్యాల: ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు మౌలిక వసతులను కల్పించాలని డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు నిర్వాహకులకు సూచించారు. చిట్యాల పట్టణంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం డీఎస్‌ఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో ధాన్యం కొనుగోలు తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మే రైతులు, కొన్న ధాన్యం వివరాలను నమోదు చేసుకోవాలని పీఏసీఎస్ సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట డీఎం నాగేశ్వర్‌రావు, డీసీఏఓ శ్రీనివాస్, సివిల్ సప్లయ్ ఆర్‌ఐ డి.లింగస్వామి, పీఏసీఎస్ సీఈఓ బ్రహ్మాచారి, సెంటర్ ఇన్‌చార్జ్ నాగరాజు, ఏఈఓ వికాస్ పాల్గొన్నారు.

కొనుగోళ్లను వేగవంతం చేయాలి

కనగల్: మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఏపీఎం బత్తుల నరహరి కోరారు. శుక్రవారం మండల పరిధిలోని చెట్లచెన్నారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని ఆరబెట్టుకుని కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. సీరియల్ ప్రకారంగా కొనుగోళ్లను చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సీసీ అంజయ్య ఐకేపి సిబ్బంది, సంఘబంధం మహిళ సభ్యులు తదితరులున్నారు.

ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

చండూరు : నవంబర్ 30వ తేదీన జరిగే జనరల్ ఎన్నికలను పగడ్బందీగా నిర్వహించాలని మునుగోడు ఎన్నికల అధికారి దామోదర్ రావు అన్నారు. శుక్రవారం స్థానిక మరియానికేతన్ పాఠశాలలో పీఓ, ఏపీఓలకు ఈవీఎంలపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఈఆర్ఓ ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్ రెడ్డి, డీఈఓ భిక్షపతి, ఎంఈఓ గురువారావు పాల్గొన్నారు.

తైక్వాండో పోటీలు ప్రారంభం

నల్లగొండ రూరల్ :మహాత్మాగాంధీ యూనివర్సిటీలో శుక్రవారం ఎంజీయూ రిజిస్ట్రార్ కృష్ణారావు తైక్వాండో పోటీలను ప్రారంభించారు.పురుషుల విభాగంలో ఐదు కళాశాలు, మహిళ విభాగంలో నాలుగు కళాశాలల నుంచి పోటీల్లో పాల్గొన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబర్చిన పురుషులకు నవంబర్ 2 నుండి 5వరకు మహిళలకు నవంబర్ 6 నుండి 9 వరకు సౌత్ వెస్ట్ జోన్ పోటీలకు యూనివర్సిటీ ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో క్రీడల డైరెక్టర్ ఉపేందర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ మద్దిలేటి, మురళి, హరీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో విజయం



సిల్వర్ మెడల్‌తో సాయి

కట్టంగూర్ : నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ నందు యూనివర్సిటీ స్థాయి ఇంటర్ కాలేజ్ మీట్ టోర్నమెంట్‌లో భాగంగా శుక్రవారం నిర్వహించిన ఫైనల్ తైక్వాండో ఆటలో జోనా కాలేజీ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అయిటిపాములకు చెందిన విద్యార్థి సాయి ఉత్తమ ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ సాధించాడు. విద్యార్థి మెడల్ సాధించటం పట్ల కాలేజీ ప్రిన్సిపాల్ జానీ, యానమాన్యం హమీద్, అభినందించారు.

మార్పు చూపించాను .. మళ్లీ ఆశీర్వదించండి

- నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



అభివాదం చేస్తున్న కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్: నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి మీ మధ్యే ఉన్నాను.. ఇచ్చిన హామీ ప్రకారం నల్లగొండను అభివృద్ధి చేసి మార్పు చూపించాను.. మళ్లీ ఆశీర్వదించండి అని నల్లగొండ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని వివిధ వార్డుల్లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను ప్రజలను నమ్ముకొని పని చేశానని, కాంగ్రెస్ నాయకుడు 365 రోజులు హైదరాబాద్‌లో ఉండి మన నాయకులను అంగడి సరుకు చేశాడని ఆరోపించారు. సీఎం కేసీఆర్ అండతో నల్లగొండ రూపు రేఖలు మార్చానని, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాత్రం 20 ఏళ్లలో నల్లగొండను భష్టు పట్టించాడని అన్నారు. రూ. 1300 కోట్లతో నల్లగొండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, ఆయన మాత్రం మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకొని అభివృద్ధిని గాలికి వదిలేశాడన్నాడు. అన్ని పనులు పూర్తి అవడానికి రెండు సంవత్సరాలు పడుతదని, కేసీఆర్ ప్రభుత్వం వస్తేనే అభివృద్ధి పనులు పూర్తి అవుతాయన్నారు. కారు గుర్తుపై ఓటేసి తనను రెండవ సారి గెలిపించాలని కోరారు. వృద్ధుల పింఛన్లు రూ. 3016 నుంచి రూ. 5016, దివ్యాంగులకు రూ. 4016 నుంచి రూ. 6016 లకు విడుతల వారీగా పెంచనున్నట్లు తెలిపారు. రైతుబంధు రూ. 12 వేల నుంచి 16 వేలకు, మహిళలకు రూ. 3 వేల భృతి, రూ. 400లకే గ్యాస్ సిలిండర్, బీపీఎల్ కుటుంబాలకు రూ. 5 లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. కేసీఆర్ ప్రభుత్వం మూడో సారి ముఖ్యమంత్రి అయితేనే ఈ పథకాలు అమలు చేయడం సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్ గుర్రం ధనలక్ష్మీ వెంకన్న, మాజీ కౌన్సిలర్ మిర్యాల యాదగిరి, తరాల యాదగిరి, చక్రవర్తి, రాజేందర్, సింగిరికొండ శివశంకర్, శ్యాంసుందర్, దోనాల నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజగోపాల్‌రెడ్డి చేరికను స్వాగతిస్తున్నాం

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత



సమావేశంలో మాట్లాడుతున్న కైలాస్ నేత

మునుగోడు: బీజేపీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేరికని తాము స్వాగతిస్తున్నామని, తమ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత అన్నారు. శుక్రవారం ఆయన మునుగోడులోని తన క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. బీసీ నేతగా ఇప్పుడు ఇప్పుడే ఎదుగుతున్న నాకు మునుగోడు అసెంబ్లీ టికెట్ ఇప్పించి గెలిపించాలని కోరారు. కోమటిరెడ్డి బ్రదర్స్ తమ రాజకీయ జీవితంలో ఎంతో మంది బడుగు, బలహీన వర్గాల నేతలకు టికెట్లు ఇప్పించి గెలిపించిన నాయకులని కొనియాడారు. అదే తరహాలో నాకు అవకాశం ఇచ్చి ఓ ప్రజా ప్రతినిధిగా చట్ట సభలకు పంపాలని కోరారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని ఈ ఎన్నికలల్లో ఎలాగైనా గెలిచేందుకు నియోజకవర్గానికి రూ.100 కోట్ల చొప్పు డబ్బు ముటాలని పంపి ఓటర్లని ప్రలోభాలకు గురిచేస్తున్నాయన్నారు. ఆ పార్టీలు ఎన్ని ఎత్తులు వేసినా పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేసే కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో 80 స్థానాలకు పైగా గెలుచుకొని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశాడు. గత 10 ఏండ్ల కాలంగా సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజల ధనాని ఎంత దోచుకున్నాడో ప్రతి ఒక ఓటరుకు తెలుసన్నాడు. ఆయన అవినీతి పాలనే ఆయని గద్దె దింపుతుందన్నారు. గత ఉప్ప ఎన్నికలల్లో నియోజకవర్గంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు డబ్బుని ఏర చూపి తమ పార్టీలో చేర్చుకునేందుకు ప్రయత్నాలు చేశారన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ తప్పా మరొక పార్టీకి మేము వెళ్లమని చెప్పి నేటికి ఆ జేండాని పట్టుకొని అనేక మంది కాంగ్రెస్ నాయకులు మునుగోడులో ఉన్నారన్నారు. వారి అందరిని ఇటీవల పార్టీలో చేరిన రాజగొపాల్ రెడ్డి కలుపుకొనిపొయి స్థానిక సంస్థల ఎన్నికలల్లో, నామినేషన్ పదవులల్లో తగిన ప్రాదాన్యత కల్పించాలని కొరారు. ఏ ఒక నాయకుడిని కూడా చిన్నచూపు చూడవద్దని, కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం కలిగిన అందరిని సమాన దృష్టితో చూడాలన్నారు. సమావేశంలో మాజీ సర్పంచ్‌లు మారగొని అంజయ్య గౌడ్, బోయపర్తి లింగయ్య, పన్నాల లింగయ్య యాదవ్, భట్టు జగన్ యాదవ్, శ్రీనివాస్, హనుమంత్, మేకల సాగర్ రెడ్డి, బడేసాహబ్, రాజు, రఫీ, రవి, యాదయ్య, నర్సింహ, శంకర్, మధు, కాటం వెంకన్న, శంకర్, అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సేవకుడిగా వస్తున్న.. అసెంబ్లీకి పంపండి

కనగల్ : నల్లగొండ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడానికి మీలో ఒక్కడిగా మీ ఇంటి కుటుంబ సభ్యుడిగా సేవ చేయడానికి వస్తున్నానని ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్ పానుగోడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కనగల్ మండలంలోని పానుగోడు గ్రామంలో గడపగడపకు తిరిగి ప్రచారాన్ని నిర్వహించి సింహం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ బీఆర్ఎస్‌లకు చెందిన నాయకులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి

మాడుగులపల్లి : పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బంది లేకుండా అన్ని వసతులు కల్పించాలని తహసీల్దార్ జమీరొద్దీన్ సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, దివ్యాంగులకు ఇబ్బంది లేకుండా ర్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. వసతులు లేని పోలింగ్ కేంద్రాల్లో కల్పనకు కలెక్టర్ నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, ఎంపీఓ రవికుమార్, పీఆర్ఏఈ నరేష్ కుమార్, ఏపీఓ శ్రీనివాస్‌రెడ్డి, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



కొండకిందిగూడెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కేతేపల్లి: గత ఐదేళ్ల కాలంలో నియోజకవర్గంలో రూ.కోట్లతో చేసిన అభివృద్ధిని చూసి తనను మళ్లీ ఆశీర్వదించాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరారు. మండలంలోని ఇనుపాముల, బండపాలెం, కొండకిందిగూడెం గ్రామాలలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో తనకు ఓటు వేయాలని గ్రామస్తులను అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి జగదీష్‌రెడ్డిల సహకారంతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేశానని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రజల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ వినూత్న పథకాలు ప్రకటించి అమలు చేస్తున్నట్లు వివరించారు. సీఎం కేసీఆర్ మరోసారి ప్రజల కోసం అద్భుతమైన మేనిఫెస్టోను ప్రకటించారని చెప్పారు. కార్యక్రమంలో నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, కేతేపల్లి జడ్పీటీసీ బొప్పని స్వర్ణలతసురేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మారం వెంకట్ రెడ్డి, ఆర్ఎస్ఎస్ మండల కోఆర్డినేటర్ బంటు మహేందర్, ఆయా గ్రామాల సర్పంచులు గోలి మంజుల వేణుమాధరెడ్డి, జాల వెంకట్‌రెడ్డి, జయమ్మ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో పలువురి చేరిక

కేతేపల్లి మండలంలోని బండపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 మంది నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిక ఎమ్మెల్యే బీఆర్ఎస్ కండువా కప్పి ఆహ్వానించారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో విద్యా కమిటీ చైర్మన్ మాతంగి అనితసైదులు, మాతంగి విజయ్, సైదులు, నకిరెకంటి సుందర్, మాతంగి భాస్కర్, వంగూరి సుధాకర్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మారం వెంకట్‌రెడ్డి, స్థానిక సర్పంచి వంగూరి జయమ్మ పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

కట్టంగూర్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని చెర్వుఅన్నారం, గార్లబాయిగూడెం, కురుమర్తి గ్రామాల్లో ఆయన ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకే ఓటు వేయాలని ఓటర్లను ఆయన కోరారు. మండలంలోని రామచంద్రాపురంకు చెందిన పలు పార్టీల నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తరాల బలరాములు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏడుకొండలు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు నంద్యాల చైతన్యనర్సిరెడ్డి, బోడ సరితయాదగిరి, గుర్రం సైదులు, ఎడ్ల చిన్నరాములు, గుండగోని రాములు, ఎంపీటీసీ బీరెల్లి రాజ్యలక్ష్మిప్రసాద్ ఉన్నారు.

చదువుతో పాటు క్రీడాల్లో రాణించాలి



ప్రతిభ చూపిన విద్యార్థినులు

నల్లగొండ రూరల్ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని స్థానిక మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ ఘనశ్యాం అన్నారు. ఎంజీయూలో శుక్రవారం నిర్వహించిన ఇంటర్ కాలేజీ టోర్నమెంట్‌లో భాగంగా టైక్వాండో మహిళ విభాగంలో స్థానిక మహిళ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థినులు గోల్డ్ మెడల్ సాధించారు. నవంబర్ 3,4న ఎంజీయూ నుంచి రాజస్థాన్ యూనివర్సిటీలో నిర్వహించే తైక్వాండో పోటీల్లో పాల్గొంటారని కళాశాల పిజికల్ డైరెక్టర్ రాజారాం తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్స్‌పాల్ భాస్కర్ రెడ్డి, అధ్యాపకులు దేవవాణి, నరేష్, వెంకటకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆరోపణలు అవాస్తవం

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకుల తీరు వల్లే తాము పార్టీ వీడాల్సిన పరిస్థితి వచ్చిందని ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రజా ప్రతినిధులు తెలిపారు. శుక్రవారం తిప్పర్తిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తాము డబ్బులకు ఆశపడి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని ఖండించారు. ఆది నుంచి మండల పార్టీ అధ్యక్షుడు, అతని వర్గం తమపై వివక్ష చూపిస్తూ వచ్చారన్నారు. ఎన్ని అవమానాలకు గురి చేసినా భరించామన్నారు.

ముమ్మర తనిఖీలు



తనిఖీలు చేస్తున్న ఎస్ఐ రంగారెడ్డి

మర్రిగూడ: మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద శుక్రవారం సాయంత్రం స్థానిక ఎస్ఐ కె.రంగారెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీని ముమ్మరంగా చేపట్టారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరూ నియమ, నిబంధనలను పాటించాలని కోరారు. ఆయన వెంట సిబ్బంది శంకర్‌రెడ్డి, గణేష్, వాహీద్, సైదులు, రమేష్ ఉన్నారు.

బీఆర్ఎస్ గెలుపు ఖాయం

మర్రిగూడ: మునుగోడులో మరోసారి బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపు ఖాయమని ఆ పార్టీ మండల నాయకులు వట్టికోటి శేఖర్ అన్నారు. శుక్రవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. ఆయన వెంట పగడాల రఘు, శ్రీకాంత్, అంజి ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

కనగల్: మండల పరిధిలోని పానుగోడు గ్రామానికి చెందిన చాడ నాగేష్, పూజ దంపతుల కుమార్తె కీర్తి అనారోగ్యం బారిన పడి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. కీర్తి తండ్రి నాగేష్ అత్యంత నిరుపేద కుటుంబానికి చెందినవాడు. ప్రస్తుతం అతను కిరాయి ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. కీర్తికి వైద్యం చేసేందుకు డాక్టర్లు రూ.4లక్షలు రూపాయాలు ఖర్చు అవుతాయని చెప్పగా గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తక్షణ సహాయంగా శుక్రవారం రూ.50 వేల నగదు పంపించాడు.

యువజన వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

చండూరు: యువజన వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని అఖిల భారత యువజన సమాఖ్య మండల అధ్యక్ష, కార్యదర్శి కొంగ్రెడ్డి సాయి, గడ్డం నవీన్ పిలుపునిచ్చారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర 2వ మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను స్థానిక మాదగోని నరసింహ భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో కేసీఆర్, నరేంద్ర మోదీ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారన్నారు. కార్యక్రమంలో శివ, శంకర్ పాల్గొన్నారు.